ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 13.05.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యను పరిష్కరించేలా మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను కలిసిన ప్రైవేట్ సంస్థ ప్రతినిధులకు సూచించారు.

2. నైపుణ్యాభివృద్ధి, భాషా, వృత్తిపరమైన శిక్షణ ద్వారా యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించడం టామ్ కామ్ ప్రధాన లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.

3. ఈనెల 25 నుంచి 31 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

4. వచ్చే మూడు రోజుల పాటు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**ఉబర్**

ప్రధాన నగరాల్లో పెరుగుతున్న పార్కింగ్ సమస్యపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను కలిసిన ఒక ప్రైవేట్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. అవకాశం ఉంటే మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఈరోజు ఒక వాహన సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశం అయింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలంగాణలో తమ సంస్థ వ్యాపార కార్యకలాపాలను దారా ఖోస్రోషాహి వివరించారు. హైదరాబాద్‌లో తాము ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో 600 మంది ఇంజినీర్లు పనిచేస్తున్నట్లు వివరించారు.

**పిటిసి, హైదరాబాద్**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

నైపుణ్యాభివృద్ధి, భాషా శిక్షణ, వృత్తిపరమైన శిక్షణ ద్వారా స్థానిక యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ప్రధాన లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జర్మనీలో ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు జూన్ 10, 2026 నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించారు. మంచిర్యాల జిల్లా, మందమర్రిలోని స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన జర్మనీ జాబ్ ట్రైనింగ్ క్యాంప్‌లో పాల్గొని మాట్లాడుతూ మంత్రి...

**బైట్ ... వివేక్ వెంకటస్వామి**

**పిటిసి, మంచిర్యాల**

**సీతక్క**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 25 నుంచి 31 వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, జీవనోపాధి కార్యక్రమాలు, ఆర్థిక స్వావలంబన చర్యలు ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా వారోత్సవాల కార్యక్రమాలు ఉండాలని సూచించారు. ప్రతి రోజు భిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలను చాటి చెప్పే విధంగా షెడ్యూల్ రూపొందించాలన్నారు. కనీసం 4 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

**డెస్క్**

**అడ్లూరి లక్ష్మణ్**

విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా ధర్మపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి  పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

బైట్ ... అడ్లూరి లక్ష్మణ్

పిటిసి, జగిత్యాల

**వాకిటి శ్రీహరి**

నారాయణపేట జిల్లా, నర్వ మండలంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియను మంత్రి స్వయంగా పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గన్ని బ్యాగుల కొరత ఉన్న విషయాన్ని రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ శ్రీలతకు ఫోన్ చేసి అవసరమైన గన్ని బ్యాగులను తక్షణమే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

పిటిసి, మహబూబ్ నగర్

**భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్**

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర బృందం ఈరోజు రాజ్ భవన్లో గవర్నర్, బీఎస్‌జీ చీఫ్ పేట్రన్ శివ ప్రతాప్ శుక్లాను కలిసింది. బీఎస్‌జీ రాష్ట్ర ప్రధాన కమిషనర్ దాన కిశోర్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్ తో కూడిన బ్రుందం రాష్ట్రంలో సంస్థ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై గవర్నర్ కు వివరించింది. బీఎస్‌జీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు, గవర్నర్ ఫండ్స్ సహాయంతో చర్యలు చేపడుతున్నామని దాన కిషోర్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1,200 బీఎస్‌జీ

యూనిట్లు పనిచేస్తుండగా, 30 వేల మందికి పైగా విద్యార్థులు స్కౌటింగ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని చెప్పారు.

డెస్క్

**అడ్మిషన్**

తెలంగాణలోని మోడల్ స్కూల్స్ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ కోర్సులకు పాఠశాల విద్యాశాఖ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో MPC, Bi.PC, ACE, CEC గ్రూపులలో ఉచితంగా చేరవచ్చు. ప్రతి గ్రూపులో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ దరఖాస్తులను ఈరోజు నుంచి ఈనెల 25వ తేదీ వరకు సమర్పించవచ్చు.

డెస్క్

**పల్లె పాటల పండుగ**

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆధ్వర్యంలో రేపు సాయంత్రం "పల్లె పాటల పండుగ" ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆకాశవాణి తెలంగాణ రాష్ట్ర రీజనల్ ఛానల్ మేనేజర్ బానోతు హరి సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆకాశవాణి ఆవిర్భావ 90 వసంతాల వేడుకలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంలో గత సంవత్సరం జూన్ నుంచి అనేక సృజనాత్మక కార్యక్రమాలని రూపొందించి నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమం రేపు సాయంత్రం తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఎన్.టి.ఆర్ ఆడిటోరియంలో జరుగుతుందని పేర్కొన్నారు. డాక్టర్ గోరటి వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ

కార్యక్రమంలో, గడ్డం రమేష్ బృందం వారి పల్లె పాటలు, ఏనుగుల నరసయ్య బృందం వారి ఒగ్గు కథ ఆహూతులను అలరించచనున్నాయని వివివరించారు.

డెస్క్

**పరీక్ష**

2026-28 విద్యా సంవత్సరానికి డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సులలో ప్రవేశానికి TGDEECET-2026 పరీక్ష నిర్వహించనున్నారు.ఈ పరీక్షకు మొత్తం32 వేల 611 దరఖాస్తులు అందినట్లు DEECET కన్వీనర్ కార్యాలయం తెలియజేసింది. వీటిలో తెలుగు మాధ్యమం నుండి 12 వేల 384, ఇంగ్లీషు మాధ్యమం నుండి 18 వేల 993, ఉర్దూ మాధ్యమం నుండి 1,234 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించింది.

డెస్క్

**ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**

లారీలు, గన్ని బ్యాగుల కొరతతో రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు, ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని బిజెపి నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఈరోజు నిర్మల్ నియోజకవర్గంలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బైట్ ... మహేశ్వర్ రెడ్డి

పిటిసి, నిర్మల్

**ఆది శ్రీనివాస్**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**వాతావరణం**

వచ్చే మూడు రోజుల పాటు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఎల్లుండి నుండి ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

**పీఎస్**

**వరంగల్ ఎంపీ**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తో ఆధునిక ఇంగ్లీష్ మీడియం విద్యను, ఉచితంగా పేద విద్యార్థులకు అందిస్తున్నామని, విద్యార్థుల బోధనా అవసరాలు తీర్చడానికి రాష్ట్రంలో 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక విద్యా వారోత్సవాల్లో ఎంపి పాల్గొన్నారు.

పిటిసి, వరంగల్

**డీజీపీ సి.వి ఆనంద్**

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని డీజీపీ సి.వి ఆనంద్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు డీజీపీ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ఎస్పి మహేష్ బి బీతే పాల్గొన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**COE CET 2026 ఫలితాలు**

తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించిన COE CET 2026 ఫలితాలు ఈరోజు విడుదలయ్యాయి. ఎంపికైన విద్యార్థులు ఫలితాల జాబితాలో తమ పేరు నిర్ధారించుకుని, కేటాయించిన COE ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని సంస్థ కార్యదర్శి కె. సీతాలక్ష్మి సూచించారు.

**డెస్క్**